

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం



గురువారం, 04 ఏప్రిల్ 2024

# సినిమా హాళ్లు, మద్యం షాపుల డ్యూటీలకు ఉన్న ఉద్యోగులు పెన్షన్లు ఇవ్వడానికి లేరా?



శతఘ్ని న్యూస్: వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు పెన్షన్లు అందించడంలో ప్రభుత్వ తీరుపై జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ సామాజిక మాధ్యమం ఎక్స్ ద్వారా స్పందించారు. ఆయన చేసిన పోస్టులు ఇవీ...

1. ఆంధ్రప్రదేశ్ చీఫ్ సెక్రెటరీ గారూ... వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు ఇళ్ళ దగ్గర పింఛను అందించడానికి ఉన్న ఇబ్బంది ఏమిటి? పవన్ కళ్యాణ్ సినిమా రిలీజ్ అయితే థియేటర్స్ దగ్గర రెవెన్యూ ఉద్యోగులకి డ్యూటీలు వేస్తారు.. తహశీల్దార్ నంబర్స్ ఇస్తారు. మరి పింఛన్లు ఇవ్వడానికి ఉద్యోగులు లేరా? కరోనా కాలంలో మద్యం షాపుల దగ్గర ఉద్యోగులకి డ్యూటీ వేసిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు, గ్రామ రెవెన్యూ యంత్రాంగం ద్వారా పెన్షన్లు ఇళ్ళ దగ్గర ఇవ్వొచ్చు. వైసీపీ నాయకులు చేసే మెలో డ్రామాలకీ, బ్లేమ్ గేమ్స్ కీ ప్రభుత్వ నిర్ణయాలు బలం ఇస్తున్నాయి.

2. జనసేన నాయకులు, జన సైనికులకు నా విజ్ఞప్తి..

పింఛన్లు తీసుకోవాల్సిన వృద్ధులకు, దివ్యాంగులకు తోడుగా ఉండండి. పింఛన్ ఇచ్చే కార్యాలయానికి మీ వాహనంపై జాగ్రత్తగా తీసుకువెళ్ళండి. పింఛన్ ఇప్పించండి. ఆ తరవాత ఇంటి దగ్గర దించి రాగలరు. సామాజిక బాధ్యతగా మీరంతా పింఛన్లు తీసుకొనేవారికి సహాయం అందించగలరు. జనసేన శ్రేణులతోపాటు కూటమిలో భాగమైన టిడిపి, బీజేపీ కార్యకర్తలు, నాయకులు ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవాలని కోరుతున్నాను.

## శ్రీ పవన్ కళ్యాణ్ పర్యటన వాయిదా

శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు తీవ్ర జ్వరంతో బాధపడుతున్నారు. జ్వరం తీవ్రత ఎక్కువగా ఉన్నందున విశ్రాంతి అవసరమని వైద్యులు సూచించారు. ఈ రోజు తెనాలిలో చేపట్టాల్సిన వారాహి విజయ భేరి కార్యక్రమంతోపాటు ఉత్తరాంధ్ర పర్యటన వాయిదా వేశారు. కనీసం రెండుమూడు రోజుల విశ్రాంతి అవసరం అని వైద్యులు తెలిపారు. రీ షెడ్యూల్ చేసి పర్యటన పునః ప్రారంభిస్తారు. రీ షెడ్యూల్ చేసిన కార్యక్రమాన్ని త్వరలో ప్రకటిస్తారు.


## పాతపాడు గ్రామంలో మన కోసం మన నాయకర్


శతఘ్ని న్యూస్: నరసాపురం నియోజకవర్గం పాతపాడు గ్రామంలో మన కోసం మన నాయకర్ కార్యక్రమం టీడీపీ-బీజేపీ పార్టీలు బలపరిచిన నరసాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మిడి నాయకర్, మాజీ మంత్రివర్యులు కొత్తపల్లి సుబ్బారాయుడు, నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పొత్తూరి రామరాజు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆ గ్రామంలో త్రాగునీటి సమస్యతో బాగా ఇబ్బందులు పడుతున్నట్టు గ్రామ ప్రజలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొల్లాటి గోపీకృష్ణ, వలవల నాని, ఆకన చంద్రశేఖర్, బందెల రవీంద్ర, వాతాడి కనకరాజు, గుబ్బల మార్రాజు, అందే దొరబాబు, ఒడుగు ఏసుబాబు, ఉప్పులూరి రాంబాబు, వాతాడి ఉమ, గుబ్బల నాగరాజు, మల్లాది గంటయ్య, రమణి నరసింహస్వామి, బసవాని రెడ్డియ్య, బొడ్డు సాంబమూర్తి, రాజగోపాల్, రేవు అచ్చియ్య, పోలిశెట్టి నళిని, అంబటి అరుణ, గణేశ్న శ్రీరామ్, యర్రంశెట్టి బాబులు, దొడ్డా బాబ్జీ, రమణి చిన్నారి, ముత్యాల రాంబాబు, నడిపల్లి శ్యామ్, బొడ్డు త్రిమూర్తులు, అందే రంగబాబు, దొంగ సత్యనారాయణ మరియు నియోజకవర్గ జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## పెంచనర్లను అడ్డుపెట్టుకొని వైసీపీ కొత్త డ్రామాలు



శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం, జగన్మోహన్ రెడ్డి పింఛన్ల రూపంలో కొత్త డ్రామాకు తెర తీసాడని ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. పల్లెపోరులో భాగంగా పెంటపాడులో నాలుగవ రోజు శ్రీనివాస్ జనసేన-టిడిపి-బిజెపి నాయకులతో కలిసి బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్, వాలంటీర్లను పింఛన్ల పంపిణీకు దూరంగా ఉంచాలని నిబంధన విధిస్తే దాన్ని రాజకీయం చేశారని, మూడు రోజులైనా పింఛన్ల డబ్బులు పంపించకుండా నీచ రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. అబ్బా తాతలతో పాటు అభాగ్యులైన దివ్యాంగులను కూడా రోడ్లపైకి రప్పించి తన రాక్షసి క్రీడ మొదలుపెట్టాడని ఆరోపించారు. జనసేన-టిడిపి-బిజెపి నాయకులు కార్యకర్తలు ఎప్పటికప్పుడు ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు. వైయస్ రాజశేఖర్ రెడ్డిపై ఉన్న అభిమానంతో స్థానిక ఎమ్మెల్యేకి ఓట్లు వేస్తే కనీసం పెంటపాడులో డ్రైనేజీ కూడా నిర్మించలేని పరిస్థితిలో ఈ పాలన దిగజారి పోయిందన్నారు. ఎంతో అభిమానంతో ఓట్లు వేసిన ప్రజలని నీచ స్థితికి స్థానిక ఎమ్మెల్యే దిగజారడం దారుణం అన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే అభివృద్ధి పనులను శరవేగంగా ముందుకు తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఉమ్మడి పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.




శతఘ్ని న్యూస్ వాట్సప్ నంబర్: +91 9440176789

# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

SRI TV

గురువారం, 04 ఏప్రిల్ 2024




# నాయకర్ సమక్షంలో జనసేనలో చేరికలు



శతఘ్ని న్యూస్: నరసాపురం, జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి నరసాపురం నియోజకవర్గం కేపీ పాలెం సౌత్ గ్రామానికి చెందిన దొంగ పుల్లారావు, బొక్కా రామాంజనేయులు, బళ్ళ స్వామి, యాంద్ర దుర్గారావు, కతారి దాసు, కడలి నాగేశ్వరరావు, పాలపర్తి చిట్టిబాబు, నేతల జలదుర్గారావు, అందే శ్రీను, బత్తుల ఏసు, ఉల్లంపర్తి సురేష్, సిర్రా సుబ్బారావు, బొక్కా చింతారావు, కొల్లాటి నాగరాజు, కడలి మణికంఠ, బొక్కా శ్రీనివాస్, అందే లాజర్, ఒడుగు ధర్మయ్య, కతారి ముసలయ్య, చినిమిల్లి మూలాస్వామి, బళ్ళ నాగేశ్వరరావు, బొక్కా ఏడుకొండలు, బాలం సత్యనారాయణ, దొంగ నాగేశ్వరరావు మరియు దాదాపుగా 50 మంది కేపీ పాలెం సౌత్ గ్రామ సర్పంచ్ అందే దొరబాబు ఆధ్వర్యంలో మరియు నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి శ్రీ బొమ్మిడి నాయకర్ గారి సమక్షంలో వైసీపీ నుండి జనసేన పార్టీలో చేరారు. వారందరికీ నాయకర్ పార్టీ కండువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వలవల నాని, బొమ్మిడి సునీల్, కొల్లాటి గోపీకృష్ణ, బందెల రవీంద్ర, వాతాడి కనకరాజు, గుబ్బల మార్రాజు, నిప్పులేటి తారకరామారావు, వట్టిప్రోలు సతీష్, బందెల ఎలీషా, ఉప్పులూరి రాంబాబు, అందే జగదీష్, మేళం బాన్ను, యాతం మహేష్, అందే శివ, అందే పద్మాజీరావు, జీవరత్నం, ఆకన వీరవెంకట కృష్ణ మరియు నియోజకవర్గ జనసేన-టీడీపీ-బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు పాల్గొన్నారు.

## తూర్పు నియోజకవర్గంలో ఉమ్మడి జెండాను ఎగురవేయాలి: అమ్మిశెట్టి వాసు



శతఘ్ని న్యూస్: విజయవాడ, జనసేన పార్టీ తూర్పు నియోజకవర్గ కార్యాలయంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి & విజయవాడ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అమ్మిశెట్టి వాసు ఆధ్వర్యంలో డివిజన్ అధ్యక్షులతో, నాయకులతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా అమ్మిశెట్టి వాసు మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికలలో బూత్ స్థాయిలో ఏ విధంగా ఎలక్షన్ నిర్వహించాలి, ప్రత్యర్థి పార్టీ అభ్యర్థిని ఏ విధంగా ఎదుర్కోవాలో అనే అంశాలు మాట్లాడుతూ విజయవాడ తూర్పు నియోజకవర్గంలో వైయస్సార్సీపి అభ్యర్థి దేవినేని అవినాష్ ను చిత్తుచిత్తుగా ఓడించి జనసేన-బీజేపి-తెలుగుదేశం పార్టీల ఉమ్మడి అభ్యర్థి గద్దె రామ్మోహన్ రావుని మరియు విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని)ని అఖండ మెజారిటీతో గెలిపించి తూర్పు నియోజకవర్గంలో ఉమ్మడి జెండాను ఎగురవేయాలని ఆ దిశగా నాయకులు, డివిజన్ల అధ్యక్షులు కష్టపడి పని చేయాలని సూచించడం జరిగింది.

## మాగుంట రాఘవరెడ్డి మరియు అయినాబత్తిన ఘనశ్యామ్ లను మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: ఒంగోలులో మాగుంట రాఘవరెడ్డి మరియు అయినాబత్తిన ఘనశ్యామ్ లను కొండపి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అతి త్వరలో కొండపి నియోజకవర్గంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కనపర్తి మనోజ్ కుమార్, ఐయినాబత్తిన రాజేష్, గూడా శశిభూషణ్, సయ్యద్ ఖాజా హుస్సేన్, కిచ్చం శెట్టి ప్రవీణ్ కుమార్, లింగంగుంట చంద్రవాస్, మేళం శ్రీనివాసరావు, పంబ వీరబ్రహ్మయ్య మరియు అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబునాయుడుని మర్యాదపూర్వకంగా కలిసిన గిడ్డి



శతఘ్ని న్యూస్: కొత్తపేట నియోజకవర్గం, రావులపాలెంలో నారాచంద్రబాబునాయుడుని పి.గన్నవరం నియోజకవర్గ జనసేన-టిడిపి-బిజెపి ఉమ్మడి అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికడం జరిగింది. ఈ కార్యకరంలో జనసేన-టిడిపి-బిజెపి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ



శతఘ్ని న్యూస్: గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం, కార్వేటి నగరం మండలం, ముక్కరవానిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో జనసేన పార్టీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సామంతి సురేష్ ఆధ్వర్యంలో బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ మన ఇంటికి మన థామస్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెనుమూరు మండల అధ్యక్షులు పామూరు శ్రీనివాసులు, ఎస్ ఆర్ పురం మండల అధ్యక్షులు చిరంజీవి, ఉపాధ్యక్షులు చందు, చార్లెస్, గంగాధర నెల్లూరు మండలం అధ్యక్షులు సురేష్ రెడ్డి, కార్వేటినగరం మండలం బీసీ సెల్ అధ్యక్షులు దేవా రామచంద్ర మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## జనసేన కౌన్సిలర్ విజయలక్ష్మిని మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి అభ్యర్థి ఆనందరావు



శతఘ్ని న్యూస్: కోనసీమ జిల్లా, జనసేన పార్టీ అమలాపురం పురపాలక 9వ వార్డు కౌన్సిలర్ గొలకోటి విజయలక్ష్మి, గొలకోటి వాసులను వారి స్వగృహము నల్లాగార్డెన్స్ నందు అమలాపురం నియోజకవర్గం కూటమి టిడిపి అభ్యర్థి అయితాబత్తుల ఆనందరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం, జనసేన-బీజేపీ కూటమి తెలుగుదేశం అసెంబ్లీ అభ్యర్థి ఆనందరావుతో మీ విజయానికి మా వంతు కృషి చేస్తాం అని జనసేన కౌన్సిలర్ విజయలక్ష్మి, వాసు తెలిపారు.

## గిద్దలూరులో ప్రజాగళం



శతఘ్ని న్యూస్: గిద్దలూరు నియోజకవర్గం, బెస్తవారపేట మండలంలో ప్రజాగళం నిర్వహించడం జరిగింది. కొనపల్లే, సింగసానిపల్లె, పోగుల్ల, బార్లకుంట, సింగరపల్లె, బాలేశ్వరపురం, బార్లకుంట, గలిజేరుగుళ్ళ, పివి పురం, జెన్నివారి పల్లె, చెన్నుపల్లె, చెరుకుపల్లె, గంటాపురం, బసినేపల్లె, అక్కపల్లె, ఎంపిఫ్ చెరువు, కొత్తపేట గ్రామాల్లో ఎన్.డి.ఏ కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ ఇంఛార్జి బెల్లంకొండ సాయిబాబు మాట్లాడుతూ కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డిని, మాగుంట శ్రీనివాసులురెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ ఇంఛార్జి బెల్లంకొండ సాయిబాబు, జిల్లా కార్యదర్శి లంకా నరసింహారావు, మండల అధ్యక్షులు ముంతల మధుసూదన్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి దుమ్మని చెన్నయ్య, మాచర్ల వెంకటరెడ్డి, కంభం మండల ప్రధాన కార్యదర్శి లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 04 ఏప్రిల్ 2024








## అధికారులు ఎన్నికల విధుల్లో నిష్పక్షపాతంగా వ్యవహరించాలి



శతఘ్ని న్యూస్: చిలకలూరిపేట: కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల విధుల్లో ఉన్న ఐదుగురు ఎస్పీ లు సహా ఆరుగురు ఐపీఎస్‌లు, ముగ్గురు కలెక్టర్లను కేంద్ర ఎన్నికల సంఘం బదిలీ చేయటాన్ని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజీ స్వాగతించారు.. బుధవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిష్పక్షపాతంగా పనిచేస్తేనే ఎన్నికల విధుల్లో ఉంటారని, ఏపక్షంగా.. పక్షపాతంగా.. వ్యవహరిస్తే ఉపేక్షించబోమని ఎన్నికల కమిషన్ ఈ వ్యవహారంతో స్పష్టం చేసినట్లైందని తెలిపారు. ఎన్నికల విధుల్లో ఈ అధికారులు అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరించారని, ఇందువల్లనే ఎన్నికల కమిషన్ ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు ఇక నైనా నిష్పక్షపాతంగా వ్యవహరించాలని, ఏక పక్షంగా వ్యవహరిస్తే ఇటువంటి చర్యలే పునరావృతం అవుతాయని హితవు పలికారు. పేదల పింఛన్ల పింపిణీలో కుట్ర. ఈ నెలలో సామాజిక ఫించన్లు ఆలశ్యంగా ప్రారంభించటంతో పాటు, సచివాలయాల వద్దకు వచ్చి తీసుకోవాలని ఉత్తర్వులు జారీ చేయడంపట్ల బాలాజి తీవ్ర స్థాయిలో మండి పడ్డారు. సచివాలయాల వద్ద పంపిణీ చేస్తే వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, ఇతర పింఛనుదారులు ఇబ్బందులు పడతారన్న ప్రతిపక్షాల ఫిర్యాదులను సైతం పట్టించుకోకుండా ఏక పక్షంగా నిర్ణయం తీసుకోవడం అమానుషమన్నారు. ఎండలు పెరిగి సామాన్యులు సైతం బయటకు కదలలేని పరిస్థితిలో ఉంటే వృద్ధులను పింఛన్ కోసం ఎండలో సచివాలయాల వద్దకు రావాలని ఆదేశాలు జారీ చేయడం సరికాదన్నారు. సామాజిక పింఛన్ల పంపిణీ కావాలని సచివాలయాల వద్దకు ఏర్పాటు చేసి, ఆ నెపాన్ని ప్రతిపక్షాలపై నెట్టి వేసే కుట్ర జరుగుతుందని ఆరోపించారు. ఈ విషయంపై పునరాలోచన చేసి ఇంటివద్దకే పింఛన్ పంపిణీ చేయాలని కోరారు.

## బాలశౌరిని మర్యాదపూర్వకంగా కలసిన బర్మా ఫణి బాబు



శతఘ్ని న్యూస్: మచిలీపట్నం కూటమి జనసేన పార్టీ పార్లమెంట్ అభ్యర్థి బాలశౌరిని నూజివీడు నియోజకవర్గ సమన్వయకర్త బర్మా ఫణి బాబు మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియచేసారు. ఆ సందర్భంగా ఆయన నూజివీడు జనసేన పార్టీ పరిస్థితులను విషయాలను అడిగి తెలుసుకున్నారు. అలానే కుటమి అభ్యర్థి విజయం కోసం కృషి చేయాలని తెలిపారు. ఆయనతో పాటు నూజివీడు జనసేన నాయకులు, ఎన్నికల కమిటి సభ్యులు పాశం నాగబాబు, తోట వెంకట్రావు, ఏనుగుల చక్రి, షేక్ ఇమ్రాన్, వీర మహిళలు ధార్మిక మండలి సభ్యురాలు నీట్లా ఉమా మహేశ్వరి, రామీసెట్టి తేజస్విని, జ్యోతిర్మయి పాల్గొన్నారు.

## ఉమ్మడి ప్రభుత్వ ఏర్పాటుతోనే రాష్ట్ర అభివృద్ధి: పెండ్యాల శ్రీలత

శతఘ్ని న్యూస్: అనంతపురం, జనసేన-టీడీపీ-బీజేపీ పార్టీల అంతిమ లక్ష్యం ఒక్కటే ఈ అవినీతి ప్రభుత్వన్ని గద్దె దించాలి, రాష్ట్ర ప్రజలకు సుపరి పాలన అందించాలి. ఈ లక్ష్యంతోనే జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ప్రభుత్వ వ్యతిరేక ఓటుని చీలనివ్వను అని చెప్పి అటువైపుగా అడుగులు వేసి ఈరోజు కూటమి ఏర్పాటులో ప్రముఖ పాత్ర పోషించారని జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ మహిళా కో-ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత అన్నారు బుధవారం నాడు అనంతపురం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి పార్టీల మీడియా సమావేశంలో పాల్గొన్న శ్రీలత ఈ విధంగా మాట్లాడారు. ఈరోజు అన్ని పార్టీల లక్ష్యం ఒక్కటే అవినీతి పరున్ని, రాక్షసుణ్ణి అంతం చేయాలి. సంక్షేమం మాత్రమే అడ్డుపెట్టుకొని జగన్ రెడ్డి తోపుడు బండ్ల వారితో మొదలు పారిశ్రామిక వేత్తల వరకు అందరినీ తీవ్ర ఇబ్బందులకు గురి చేశాడు. మన రాష్ట్రంలో ఎక్కడ చూసినా అవినీతి అరాచకపాలనే నడిచింది ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి నియోజకవర్గంలో ఎక్కడా అభివృద్ధి చేసిన దాఖలాలేదు కనుక మనం అనంతపురం అర్బన్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది. ఈ విషయాలన్నీ గ్రహించి మా అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు జనసేన-టీడీపీ-బీజేపీ కూటమి అభ్యర్థులు ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మి నారాయణ, ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుపాటి వెంకట ప్రసాద్ ల గెలుపుకోసం మేము జనసేన పార్టీ తరపున కృషి చేస్తామని తెలియజేసారు.




## జనసేన కౌన్సిలర్ దేవి హరికను మర్యాద పూర్వకంగా కలిసిన టిడిపి అభ్యర్థి ఆనందరావు



శతఘ్ని న్యూస్: కోనసీమ జిల్లా, జనసేన పార్టీ అమలాపురం పురపాలక 7వ వార్డు కౌన్సిలర్ గండి దేవి హారిక, గండి స్వామిలను వారి స్వగృహము నందు అమలాపురం నియోజకవర్గం టిడిపి అభ్యర్థి అయితాబత్తుల ఆనందరావు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

## జనసేన-టిడిపి-బిజేపి ఆత్మీయ సమావేశం

శతఘ్ని న్యూస్: మదనపల్లి నియోజకవర్గంలో ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జరిగిన జనసేన బీజేపీ తెలుగుదేశం పార్టీల ఆత్మీయ సమావేశంలో జనసేన పార్టీ రాయలసీమ కో-కన్వీనర్ గంగారపు రామదాస్ చౌదరి మరియు జనసేన నాయకులు కార్యకర్తలు మరియు వీర మహిళలు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన పార్టీ రాయలసీమ కో-కన్వీనర్ గంగారపు రామదాస్ చౌదరి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ఏ అభివృద్ధి నోచుకోలేదని చిప్పిలి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ పనులు, మదనపల్లిని జిల్లాగా ప్రకటించలేదని వైసీపీ ప్రభుత్వంపై విమర్శలు చేసారు. మాజీ ముఖ్యమంత్రి వర్యులు బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఎంపీగా గెలిపించుకొని మదనపల్లిని అభివృద్ధి చేసుకొందాం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం, తాళ్ల గిరి, జిల్లా జాయింట్ సెక్రటరీ సనా ఉల్లా, గజ్జల రెడ్డెప్ప, రూరల్ మండలం అధ్యక్షులు గ్రానైట్ బాబు, రామసముద్రం మండలం అధ్యక్షులు చంద్రశేఖర్, పట్టణ ప్రధాన కార్యదర్శి కావలి రెడెమ్మ, నిమ్మనపల్లి మండలం అధ్యక్షులు ప్రదీప్ సింగ్, జనసేన సీనియర్ నాయకులు తోట కళ్యాణ్, అఫ్రోజ్ ఖాన్, రూరల్ ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, ఐటీ విభాగ నాయకులు కల్లూరు లక్ష్మీనారాయణ, రామసముద్రం మండలం ఉపాధ్యక్షులు, రూరల్ ఉపాధ్యక్షులు చంద్రశేఖర, క్రాంతి బంగారం, రూరల్ ప్రధాన కార్యదర్శి పవన్ శంకర, రాజారెడ్డి, లవన్న, విజయ్ కుమార్, గంగులప్ప, రూరల్ ప్రధాన కార్యదర్శి జంగాల గౌతమ్, జయ, రూరల్ సెక్రటరీ జనర్దన్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.




# శతఘ్ని న్యూస్

SRI TV

జనగళమే మా గళం

గురువారం, 04 ఏప్రిల్ 2024


## తిరుపతిలో ఘనంగా జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం





* సర్పంచి నుంచి ఎమ్మెల్యేగా సేవ చేసి ప్రజల మన్నలను పొందాను
* తిరుపతి పుణ్యక్షేత్రాన్ని మరింత అభివృద్ధి చేయాలని పవన్ ఆదేశించారు.
* భూమన చేసిన అభివృద్ధి దొంగ ఓట్లను చేర్చడమే.
* నాకు ఒక అవకాశం ఇవ్వండి అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపెడతా

**ఆరణి శ్రీనివాసులు**

శతఘ్ని న్యూస్: తిరుపతి సిటీ, తిరుపతిలో బుధవారం జనసేన పార్టీ కార్యాలయాన్ని జనసేన–టిడిపి–బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తిరుపతి పార్లమెంట్ కూటమి ఎంపీ అభ్యర్థి వరప్రసాద్, జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, నగర అధ్యక్షుడు రాజారెడ్డి, టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు నరసింహ యాదవ్, టీడిపి నగర అధ్యక్షుడు చిన్నబాబు, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధులు భాను ప్రకాష్ రెడ్డి, సామంచి శ్రీనివాసులు మరియు మూడు పార్టీల ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ హరిప్రసాద్ మాట్లాడుతూ.. తిరుపతిలో స్థానిక ఎన్నికల తరహాలో, సార్వత్రిక ఎన్నికలు కూడా నిర్వహించి గెలవాలని వైసిపి ప్రయత్నం చేస్తుందని, మీ ఆటలు సాగవని, ప్రజలు కూటమి వైపే ఉన్నారన్నారు. వైసీపీని బంగాళాఖాతంలో కలపడం ఖాయమని స్పష్టం చేశారు.

బిజెపి నేత భాను ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ.. గతంలో బీజేపీ, జనసేన, టీడిపి కూటమి గేలిచిందని గుర్తు చేశారు. ప్రజలు రానున్న ఎన్నికల్లో కూడా ఈ కూటమికే పట్టం కడుతారన్నారు. కమిషన్ పేరుతో ఎమ్మెల్యే టీటీడీ నిధుల్లో నుంచి 200 కోట్లు కొట్టేసారని విమర్శించారు. వారి స్వస్థలాన్ని విడిచి ప్రధాని మోదీ గుజరాత్ నుంచి, చంద్రబాబు కుప్పం నుంచి, పవన్ కళ్యాణ్ పిఠాపురం నుంచి పోటీ చేస్తున్నారని.. వారికి లేని అభ్యంతరం ఆరణి శ్రీనివాసులుకు ఒక్కడినే ఎందుకు అంటగడుతున్నారని ప్రతిపక్షాలను ప్రశ్నించారు.

టిడిపి నేత నరసింహ యాదవ్ మాట్లాడుతూ.. కూటమిపై ప్రజలు నమ్మకం పెట్టాలని, ఆరణి శ్రీనివాసులు ప్రజా సేవ చేసే వ్యక్తి అని, వరప్రసాద్, శ్రీనివాసులు ప్రజలకు అందుబాటులో ఉంటారని, తిరుపతిలో కుటుంబ పాలనను తరిమికొడదామని, కూటమి అభ్యర్థులను గెలిపించుకుందామని స్థానిక ప్రజలకు పిలుపునిచ్చారు.

కూటమి ఎంపీ అభ్యర్థి వరప్రసాద్ మాట్లాడుతూ.. తాను ప్రజాసేవకే అంకితమయ్యానని, నన్ను వైసీపీలో తీవ్రంగా అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక వర్గానికే సీఎం పెద్దపీట వేశారని, నేను దళితుడను కాబట్టే నన్ను జగన్ చిన్నచూపు చూశాడన్నారు. జగన్ చుట్టూ రెడ్డి వర్గానికి చెందిన వారే ఉన్నారని, బీసీ ఎస్సీ ఎస్టీలకు వైసీపీలో సముచిత న్యాయం కల్పించలేదన్నారు. జగన్ మూర్ఖుడని, తిరుపతిలో స్వేచ్ఛగా ప్రజలు ఓటు వేసే పరిస్థితి లేదని, అవినీతి రాజకీయాలు మనకు వద్దని, ఈసారి కూటమి ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులుగా నన్ను, శ్రీనివాసులను గెలిపించాలని, తాము అందరికీ అందుబాటులో ఉంటామని ప్రజలను అభ్యర్థించారు.

తిరుపతి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ.. తాను సర్పంచి నుంచి ఎమ్మెల్యేగా సేవ చేసి ప్రజల మన్నలను పొందానని, తిరుపతి పుణ్యక్షేత్రాన్ని మరింత అభివృద్ధి చేయాలని మా అధినేత పవన కళ్యాణ్ తనను ఆదేశించారని, భూమన తిరుపతిలో చేసిన అభివృద్ధి దొంగ ఓట్లను చేర్చడం ఒకటేనని, తిరుపతిలో చేసిన అభివృద్ధి శూన్యమని, పెద్ద ఎత్తున టిడిఆర్ బాండ్లలో అవినీతికి భూమున పాల్పడ్డారన్నారు. నన్ను గెలిపిస్తే నిత్యం ప్రజలకు అండగా ఉంటానని, నాకు ఒక అవకాశం ఇస్తే గతంలో ఎన్నడూ దీని విధంగా తిరుపతిలో అభివృద్ధిని చేసి చూపుతానని ఆయన స్పష్టం చేశారు. దళితుడను చంపి డోర్ డెలివరీ చేసిన వైసీపీ లాంటి పార్టీలు మనకొద్దని వ్యక్తం చేశారు. తిరుపతిలో వైసీపీ రౌడీయిజం, దౌర్జన్యాలు పోవాలంటే ప్రజలు జనసేన, టీడీపి, బిజెపి కూటమినే గెలిపించాలని, నాకు ఒక అవకాశం ఇవ్వండి అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపెడతానని శ్రీనివాసులు కోరారు. ఈ కూటమిలో అందరూ కలిసి పని చేద్దామని, ఎక్కడైనా చిన్న వేదాభిప్రాయాలు ఉంటే వాటిని సరిదిద్దుకుంటామని, ప్రతి ఒక్కరికి తాను అందుబాటులో ఉంటానని, ముడు పార్టీల నేతలు, కార్యకర్తలు, వీరమహిళలు ఈ ఎన్నికల్లో కీలకపాత్ర పోషించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన–టిడిపి–బిజెపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు వీరమహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎన్నికల నియామవళి అవగాహన సదస్సు



శతఘ్ని న్యూస్: సత్తెనపల్లి రూరల్: బుధవారం సత్తెనపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొర్రా వెంకట అప్పారావు ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని అబ్బూరు, రెంటపాళ్ళ, భట్లురు, కందులవారిపాలెం గ్రామల్లో రానున్న ఎన్నికల దృష్ట్యా ఓటర్ల లిస్టును, స్థానిక నాయకులతో కలిసి అవగాహన కల్పించి, ఓటర్ లిస్టులను గ్రామస్తులకు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సత్తనపల్లి రూరల్ మండల అధ్యక్షులు నాదెండ్ల నాగేశ్వరరావు, దార్ల లక్ష్మయ్య మండల ప్రధాన కార్యదర్శి పెద్దింటి నాగరాజు, దార్ల శ్రీనివాసరావు, దార్ల నాగరాజు, దార్ల శ్రీనివాసరావు, పెద్దింటి రాంబాబు, దార్ల బాజీ, గండికోట నాయుడు, పెద్దినేని వెంకటేశ్వరరావు, ఏడవ వార్డు కౌన్సిలర్ రంగిశెట్టి సుమన్, కడియం అంకమ్మరావు, బుజ్జ రామకృష్ణ, స్థానిక గ్రామస్తులు ఉన్నారు.

## సుగవాసిని కలిసిన జనసేన చేనేత వికాస కార్యదర్శి



శతఘ్ని న్యూస్: రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గం: అభ్యర్థి సుగవాసి బాలసుబ్రహ్మణ్యంను బుధవారం జనసేన రాష్ట్ర చేనేత వికాస కార్యదర్శి రాటాల రామయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. రాజంపేట నియోజకవర్గంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలపై చర్చించారు. వచ్చే ఎన్నికల్లో రాజంపేటలో కూటమిలో భాగంగా విజయం సాధిస్తుందన్నారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యంను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నేత భాస్కర పంతులు, జనసేన యువ నాయకుడు పోలిశెట్టి శ్రీనివాసులు, మందూరు గోపి, కొత్తూరు వీరయ్య ఆచారి, కిషోర్, గోవర్ధన్, వీరబల్లి నాయకులు జయరామయ్య తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి అసెంబ్లీ అభ్యర్థిఅయితా బత్తుల ప్రచారం




శతఘ్ని న్యూస్: కోనసీమ జిల్లా: ఎన్డీఏ కూటమి అమలాపురం అసెంబ్లీ అభ్యర్థి అయితా బత్తుల ఆనందరావు అమలాపురం రూరల్ రెడ్డిపల్లి గ్రామంలో ప్రచారంలో నిర్వహించారు. ప్రచారంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడ సోంబాబు, కౌన్సిలర్ బొర్రా వెంకటేశ్వరరావు ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బోనం సత్తిబాబు జనసేన నాయకులు ఇసుక పట్ల రఘుబాబు తదితరులు పాల్గొన్నారు.

## జయనగర్ కాలనీలో జనసేన, టిడిపి, బిజెపిల ఇంటింటా ఉమ్మడి ప్రచారం



శతఘ్ని న్యూస్: కళ్యాణదుర్గం పట్టణం, జయనగర్ కాలనీలో బుధవారం జనసేన, టిడిపి, బిజెపి ఉమ్మడి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు తనయుడు యశ్వంత్ చౌదరి జనసేన, టిడిపి ఉమ్మడిగా ఇంటింటా ప్రచారం కళ్యాణదుర్గం పట్టణ మున్సిపాలిటీలోని జయనగర్ కాలనీలో నిర్వహించడం జరిగింది. ఈ ప్రచార కార్యక్రమంలో భాగంగా పార్టీ మేనిఫెస్టో అంశాలను, సూపర్ సిక్స్ పథకాలను ప్రతి ఇంటికి వివరించడం జరిగింది. జనసేన పార్టీ ఇంచార్జ్ బాల్యం రాజేష్ సూచనలతో ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ తరపున జనసేన వీరమహిళ షేక్ తార, పట్టణ అధ్యక్షులు వంశీకృష్ణ, కళ్యాణదుర్గం మండల అధ్యక్షులు జాకీర్ హుస్సేన్, కళ్యాణదుర్గం మండల ప్రధాన కార్యదర్శులు కార్తీక్, కళ్యాణదుర్గం మండల కమిటీ సభ్యులు అనిల్ పాల్యం, ముఖ్య నాయకులు రుహుల్ల, చిత్తప్ప, జనసైనికులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
గురువారం, 04 ఏప్రిల్ 2024




# ఇంటింటికీ జనసేన – తెలుగుదేశం – బిజెపి పార్టీల త్రిశూల వ్యూహం



శతఘ్ని న్యూస్: రాజానగరం: రానున్న ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా.. జనసేన పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలు ప్రజలకు చేరువ చేస్తూ, కూటమి పవన్ కళ్యాణ్, చంద్రబాబు, నరేంద్ర మోడీ ల లక్ష్యాన్ని నెరవేర్చేలా, వైసిపి విముక్త రాజానగరం తీర్చిదిద్దేలా.. రాజానగరం మండలం, దివాన్ చెరువు గ్రామంలో.. ప్రతీ ఇంటికీ తిరుగుతూ.. ప్రతీ ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ.. ప్రజా పరిపాలన తీసుకురావడానికి.. మన ఆశలకు, ఆకాంక్షలకు, సుపరిపాలనకు, రాజానగరం నియోజకవర్గం సమగ్రాభివృద్ధి చెందడానికి.. జనసేన – తెలుగుదేశం –బిజెపి పార్టీలు (ఎన్.డి.ఏ కూటమి) బలపరచిన ఎమ్మెల్యే అభ్యర్ధి "బత్తుల బలరామకృష్ణ" తనకు ఒక అవకాశం ఇచ్చి, ఆశీర్వదించి, అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించిన రాజానగరం నియోజకవర్గ జనసేన – తెలుగుదేశం –బిజెపి పార్టీలు బలపరచిన మన ఎమ్మెల్యే అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి. ఈ కార్యక్రమంలో జనసేన– తెలుగుదేశం – బిజెపి పార్టీల పెద్దలు, నాయకులు, జనసైనికులు, కార్యకర్తలు, వీరమహిళలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మైలవరం జనసేన కార్యాలయంలో టిడిపి పార్టీల ఆత్మీయ సమావేశం




శతఘ్ని న్యూస్: మైలవరం: స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జనసేన పార్టీ మైలవరం మండల అధ్యక్షులు శీలం బ్రహ్మయ్య మాట్లాడుతూ.. ది:04-04-2024 అనగా గురువారం సాయంత్రం 5.00ప్మ గంటలకు కొండపల్లిలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జనసేన మరియు తెలుగుదేశం పార్టీల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని! ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు, మండల అధ్యక్షులు, మండల కమిటీ సభ్యులు, గ్రామఅధ్యక్షులు, గ్రామ కమిటీ సభ్యులు, జనసైనికులు, వీరమహిళలు ప్రతి ఒక్కరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్డీఏ కూటమి ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాద్(చిన్ని), మరియు మైలవరం నియోజకవర్గ ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వసంత వెంకట కృష్ణ ప్రసాద్ హాజరవుతారని తెలియజేశారు. జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు మైలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ అక్కల రామ్మోహన్ రావు(గాంధీ)అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా ప్రోగ్రాం కమిటీ మెంబర్ పురమ సతీష్, జనసేన పార్టీ మండల నాయకులు ఆకుతోట ఈశ్వర్, చంద్రాల మురళీకృష్ణ, మాదినేని చిన్న రామారావు, ఉయ్యూరు నాగరాజు, చంద్రగూడెం గ్రామ ప్రధాన కార్యదర్శి మర్రి కొండలరావు, సంయుక్త కార్యదర్శి పెద్దారపు సాయి, వెల్వడం గ్రామ జనసైనికులు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన, టి.డి.పి నాయకులతో సమావేశమైన ఇమ్మడి కాశీనాథ్



శతఘ్ని న్యూస్: ప్రకాశం జిల్లా, మార్కాపురం నియోజకవర్గం: తర్లుపాడు మండలం, సూరేపల్లి గ్రామం నందు రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా జనసేన మరియు తెలుగుదేశం పార్టీల నాయకులు మరియు కార్యకర్తలతో సమావేశమైన జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్. ఈ సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీను, గుండెబొమ్ము శ్రీను, యాదగిరి శివ, గ్రంథే కిషోర్, బాబు, శ్రీకాంత్, ఆదినారాయణ, చలపతి, జనసేన మరియు తెలుగుదేశం పార్టీల కార్యకర్తలు పాల్గొన్నారు.

## దొర మామిడి గ్రామంలో టిడిపి, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి కార్యక్రమం



శతఘ్ని న్యూస్: అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం: అడ్డతీగల మండలం, దొర మామిడి గ్రామం రాబోయే ఎన్నికలకు ప్రజలందరూ సిద్ధంగా ఉండాలని తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థులు ఎమ్మెల్యే, ఎంపీ అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రతి ఒక్కరికి కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు అడ్డతీగల మండలం జనసేన పార్టీ నాయకులు కుప్పాల జయరాం, పొడుగు సాయి, చేదల అంజి, కట్ట ప్రసాద్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## నందికొట్కూరు నియోజకవర్గంలో జనసేన పార్టీలో చేరికలు




శతఘ్ని న్యూస్: నందికొట్కూరు నియోజకవర్గంలో నిమిడుతూరు మండలంలో గల దేవనూరు గ్రామానికి చెందిన గ్రామస్తులు, యువకులు మా మొదటి ఓటు జనసేన పార్టీకే అని నందికొట్కూరు పట్టణంలో గల జనసేన పార్టీ కార్యాలయానికి వచ్చి నియోజకవర్గ జనసేన తెలుగుదేశం పార్టీ సమన్వయ సభ్యులు నల్లమల రవికుమార్ చేతుల మీదుగా జనసేన పార్టీ కండువా కప్పుకొని పార్టీ సభ్యత్వం తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నల్లమల రవికుమార్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం గడిచిన కాలంలో ఎలాంటి అభివృద్ధి చేయలేదని, ప్రస్తుతం ఎన్నికలు రావడంతో మళ్లీ గెలవడానికి జిత్తుల మారి నక్కలా ప్రవర్తిస్తుందన్నారు. పెన్షన్లు ఇవ్వలేక పొత్తులో భాగమైనటువంటి పార్టీలపై అబాండాలు మోపుతుందన్నారు. జనసేన పార్టీని ఎంత తొక్కలనుకుంటే అంత బలంగా తయారవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుడిపాడు ప్రభాకర్ మాట్లాడుతూ దేవనూరు గ్రామస్తులకు గుడిపాడు గ్రామస్తులకు జనసేన పార్టీ తరపున ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవనూరు గ్రామానికి చెందినటువంటి శరత్, మనీ, వెంకటేష్, మహేష్, పవన్, అరవింద్, మౌలాలి, వంశీ తదితరులు పార్టీ కండువా కప్పుకొన్నారు.

## మదనపల్లి నియోజకవర్గంలో జనసేన, బీజేపీ, టిడిపి పార్టీల ఆత్మీయ సమావేశం



శతఘ్ని న్యూస్: మదనపల్లి నియోజకవర్గంలో ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జరిగిన జనసేన, బీజేపీ, తెలుగుదేశం పార్టీల ఆత్మీయ సమావేశంలో జనసేన పార్టీ నాయకులు శ్రీ రామ రామాంజనేయులు మరియు జనసేన నాయకులు కార్యకర్తలు మరియు వీరమహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ.. ఎవరైనా వాలితో ఎదురుగా యుద్ధం చేస్తే వారి బలంలో సగం హరించే వరం వాలికి అదనపు బలం ఉన్నటు మదనపల్లి ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ బాషా నిత్యం ప్రజల్లో తిరుగుతూ రోజుకు రోజుకు బలం పెంచుకుంటూ పోతున్నారు అన్నారు. అలాగే మదనపల్లి అభిరుద్ది చెందాలి అంటే, అందరికీ న్యాయం జరగాలి అంటే షాజహాన్ బాషా గారిని ఎమ్మెల్యే గా మరియు మాజీ ముఖ్యమంత్రి వర్యులు బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి శ్రీ నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి గారి ఎంపీ గా అత్యంత బారి మెజారిటీతో గెలిపించుకొవాలి అని మదనపల్లి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## రెడ్డి సుబ్రహ్మణ్యం కు చిరు సన్మానం



శతఘ్ని న్యూస్: పి గన్నవరం: రావులపాలెంలో పొలిటిబ్యూరో సభ్యులుగా నియామతులైన రెడ్డి సుబ్రహ్మణ్యం ని సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేసిన పి గన్నవరం తెలుగుదేశం పార్టీటు మెన్ కమిటీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జడ్పీ మాజీ చైర్మన్ నామన రాంబాబు, పి గన్నవరం ఎన్.డి.ఏ ఉమ్మడి అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ తదితరులు.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

గురువారం, 04 ఏప్రిల్ 2024






## ఫ్రస్టేటెడ్ ప్రసన్న హటావో కోవూరు బచావో

శతఘ్ని న్యూస్: గండవరం, కోవూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పట్టాభి ఆధ్వర్యంలో జనసేన, తెలుగుదేశం, బిజెపిల ఉమ్మడి అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి గారిని గెలిపిచాలి అంటూ.. పార్టీలో చేరిన గ్రామ పెద్దలతో ఎన్.డి.ఏ కూటమి నాయకులు, కార్యకర్తలలతో బహిరంగ సభలో.. గునుకుల కిషోర్ జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి, ఇక్కడ రోడ్లు చూస్తే చాలా దారుణంగా ఉన్నాయి. ఎన్నిసార్లు గెలిచినా ఒక నాయకుడిగా కనీసం ఒక్క హాస్పిటల్ కూడా కట్టించలేకపోయాడు. కోవూరులో సరైన విద్య, వైద్యం అందటం లేదు.. నియోజకవర్గంలో గ్రామాలకు సరిగా రోడ్లు లేవు.. గ్రామ నిధులు అసలే లేవు..

అక్రమంగా ఇసుక, గ్రావెల్, మట్టిని దాచుకొని దోచుకుంటున్నారు. అలాగే కనిపించిన స్థలాలన్నింటినీ అక్రమంగా కబ్జా చేస్తూ నియోజకవర్గాన్ని దోచుకుతినడం తప్ప ప్రజాసేవ చేయలేని నాయకుడు ప్రసన్న. జిల్లాలో అవినీతికి కేరాఫ్ అడ్రస్ ప్రసన్న. అందుకే కొత్తగా భూ చట్టం కూడా కోవూరు నియోజకవర్గం నుంచి స్టార్ట్ చేశారు. దీని వలన మన భూములు ఎప్పుడు ఎవరు ఎక్కడైనా ఎత్తేసే అవకాశం ఉంది. దాని గురించి న్యాయస్థానంలో ప్రస్తావించాలంటే జిల్లా పరిధి దాటి ప్రవర్తించాలి లేకపోతే దానికి ఒక ప్రత్యేక కోట్లు ఏర్పాటు చేసే విధంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది. కుటుంబంలో బిడ్డ ప్రాణాలు కోల్పోతే తల్లిదండ్రులను అనుమానిస్తారు. ఇరవై నాలుగు సంవత్సరాలుగా ఆర్ఎంపీగా సేవ చేసిన ఒక పెద్ద ఆవిడ మీరిచ్చిన ఇల్లు నివాసయోగ్యంగా లేవు అంటే జూబిలీ హిల్స్ లో ఇవ్వమంటావా అని తమాషా పడతారు. నియోజకవర్గంలో ఒక మహిళ ధైర్యంగా ముందుకు వచ్చి పోటీ చేస్తుంటే నోటికొచ్చినట్లు మాట్లాడతావు. జగనన్న ఇల్లు శోభనానికి కూడా పనికిరావు అని ఆనాడు నువ్వు మాట్లాడిన నీ దిగజారుడు మాటలు, నీ ఏ గ్రేడ్ కామెంట్స్ ఏ తెలియజేస్తుంది నువ్వు ఏ విధంగా ఆలోచిస్తున్నావో. ఇలాంటి వాళ్ళు ఈ సమాజానికి హానికరం. నీకు సంస్కారం లేదు అందుకే త్రిబుల్ ఎక్స్ సబ్బుతో ప్రక్షాళన చేయాలి. నడిరోడ్డు మీద ఆడది బయట తిరిగినప్పుడే స్వాతంత్రం వచ్చినట్టు అని గాంధీజీ చెప్పినట్టు, కుటుంబ పరిపాలన ఏ విధంగా సుభిక్షంగా సాగుతుందో ఆ విధంగా సాగాలంటే కుటుంబాన్ని సమన్వయపరిచే మహిళలు రాజకీయాల్లోకి రావాలని పవన్ కళ్యాణ్ గారు ఎన్నో సార్లు చెప్పారు. అటువంటిది ఆ ప్రయత్నం ముందుకు సాగుతున్న తరుణంలో ఓ తల్లి తనపరిచయాన్ని నిర్భయంగా చెప్పింది. ఆ రోజే ప్రశాంతమ్మ కోవూరు నియోజకవర్గం లో గెలిచింది. భారీ మెజారిటీతో మేము గెలిపించడానికి ప్రజలు సిద్ధమయ్యారు. కానీ ఆమె గుండె చాటున బాధని, ఆమె బిడ్డతో పాటు మేము అందరం కూడా స్వీకరించాం. ఇది నీ పతనానికి ఇది నాంది ప్రసన్న. వీపీఆర్ ఉచితంగా ఎంతోమందికి విద్య వైద్యం అందిస్తున్నారు. అదేవిధంగా మంచినీటి సరఫరా ఎంతోమందికి అడగకుండానే సేవలు చేసిన వ్యక్తి. అలాంటి వ్యక్తులకు అవకాశం కల్పిస్తే రాష్ట్ర ప్రభుత్వంతో మరింత సేవ ఏర్పాటు చేయగలరు. ఒక మంచి హాస్పిటల్ ని కోవూరు నియోజకవర్గ నుంచి ఏర్పాటు చేయగలరు. పేదరిక నిర్మూలన చేయగలరు, అదే విధంగా నాణ్యమైన విద్యను అందించగలరు. అన్యాయం, దౌర్జన్యం, అక్రమం ఎరుగని వ్యక్తులు వేరు. వీళ్ళని తిడితే భగవంతుడు చూసుకుంటారులే అని సర్దుకునే సున్నిత మనస్కులు, కానీ మేము ఉపేక్షించే పరిస్థితి లేదు. ఎంత ఆవమానించారో అంతకంత మీరు అనుభవించే విధంగా చేయడానికి మేము సంసిద్ధం. ఫ్రస్టేటెడ్ ప్రసన్న హటావో కొవ్వూరు కాన్స్టెన్సీ బచావో.

## కూకట్ పల్లి జనసేన పార్టీ ఆఫీస్ లో ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి

శతఘ్ని న్యూస్: కూకట్పల్లి: ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతిని పురస్కరించుకొని కేపీహెచ్ బి 5వ ఫేస్ జనసేన పార్టీ ఆఫీస్ లో కూకట్పల్లి నియోజకవర్గ జనసేన కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మా రెడ్డి ప్రేమ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి ప్రతి సంవత్సరం ఏప్రిల్ 3న మరాఠా యోధుడు రాజు యుద్ధభూమిలో శౌర్యసాహసాలకు గుర్తుగా జరుపుకుంటారు అని అన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ నైపుణ్యం కలిగిన నాయకుడు మరియు వీర యోధుడు. అతను గెరిల్లా యుద్ధంలో నిపుణుడు మరియు రహస్య సైనిక కార్యకలాపాలను ప్లాన్ చేశాడు అని, అతని రహస్య యుద్ధం కారణంగా అతన్ని తరచుగా "పర్వత ఎలుక" అని పిలుస్తారు అని అన్నారు. శివాజీ మహారాజ్‌కి రామాయణం మరియు మహాభారతం గురించి చాలా తెలుసు మరియు ఆసక్తిగల పాఠకుడు, అతను ఎటువంటి అధికారిక పాఠశాల విద్యకు హాజరు కాలేదు అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా శంకర్, కలిగినేడి ప్రసాద్, షణ్ముఖ, పసుపులేటి ప్రసాద్, అన్నపరెడ్డి వెంకటస్వామి, పులగం సుబ్బు, రామరాజు, దామోదర్, మధుసూదన్ రెడ్డి, ఎర్ర రఘు, నాగబాబు, దుర్గా ప్రసాద్, సురేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.






## శనివారపు పేటలో ప్రజా సంకల్ప యాత్ర

శతఘ్ని న్యూస్: ఏలూరు: రాష్ట్రంలో అరాచక వైసిపి ప్రభుత్వాన్ని ఇంటికి పంపే బటన్ నొక్కేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఏలూరు అసెంబ్లీ టిడిపి, జనసేన, బీజేపి ఉమ్మడి అభ్యర్థి బడేటి చంటి పేర్కొన్నారు.. ఏలూరు 26వ డివిజన్ న్యూ అశోక్ నగర్‌లో బుధవారం నిర్వహించిన ప్రజా సంకల్పయాత్రలో ఆయన పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్ళి టిడిపి అధినేత చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. కూటమిని ఎన్నుకోవాల్సిన ఆవశ్యతను తెలియజెప్పారు. ఈ సందర్భంగా బడేటి చంటి మాట్లాడుతూ పోలింగ్ తేదీ ఎప్పుడు వస్తుందా. ఎప్పుడు వైసిపి కబంధహస్తాల నుంచి బయటపడదామా అని ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. సొంత కుటుంబానికే నష్టం చేకూర్చిన సైకో జగన్ రాష్ట్రానికి ఏ విధంగా మేలు చేస్తారన్న చర్చ ప్రజల్లో మొదలైందన్నారు. వైఎస్ వివేకానంద రెడ్డి హత్యకు సంబంధించి డాక్టర్ సునీత, వైఎస్ షర్మిళ అడిగిన ప్రశ్నలకు సీఎం జగన్ సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.. అంతే కాకుండా ఈ హత్యపై చర్చించేందుకు డాక్టర్ సునీత చేసిన సవాల్‌ను కూడా ఆయన స్వీకరించాలన్నారు.. గత ఎన్నికల ముందు జగన్ చెప్పిన మాయమాటలు నమ్మి జనం మోసపోయారని, అయితే ఇప్పుడు వాస్తవాలు ఒకటొకటి బయట పడుతుండడంతో జగన్ నిజస్వరూపం ప్రజలకు అర్థమవుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో అధికార వైసిపికి ప్రజలంతా ఓటుతో బుద్ధిచెప్పాలని, ప్రజాసంక్షేమాన్ని కాంక్షించే కూటమికి విజయం చేకూర్చిపెట్టాలని ఆయన కోరారు..ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ ఏలూరు నగర అధ్యక్షులు పెద్దిబోయిన శివప్రసాద్, జనసేన క్లస్టర్ ఇంచార్జ్ సుందరనీడి వెంకట దుర్గా ప్రసాద్, జనసేన నాయకులు దోనేపూడి లోవరాజు, సరిది రాజేష్, అల్లు సాయి చరణ్, ఎట్రించి ధర్మేంద్ర, బొత్స మధు, కూనిశెట్టి మురళి,కొనికి మహేష్, రెడ్డి గౌరీ శంకర్, జనసేన రవి, కురెళ్ళ భాస్కర్, మేకా సాయి, శ్రీరామ్, సాయిరామ్ సింగ్, ఎమ్.డి.సురేష్, వెంకట రమణ, వీరమహిళలు కావూరి వాణిశ్రీ, గుదే నాగమణి తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ గూడవల్లి వాసు డివిజన్ ఇంచార్జ్ చేకూరి గణేష్, లంకపల్లి మాణిక్యాలరావు, సోమిశెట్టి రాము, తాకాసి శ్రీనివాస్ మరియు టీడీపీ నాయకులు, జనసేన నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

